నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం10 జూన్ 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# మినరల్ జలం కావు.. అంతా జనరలే...

అనంతసాగరం (మేజర్ న్యూస్) మానవవాళికి, జీవకోటికి నీరు ప్రాణాధారం,మనుగడకు ఆధారం. మానవ తప్పిదం, భూగర్భ జలాల కలుషితంతో నేడు మంచినీరు వ్యాపారమైంది. ఒకప్పుడు మహానగరాలు, పట్టణాల్లో మంచి నీటిని కొని త్రాగే స్థితి. నేడు అది స్వచ్ఛమైన పల్లెలకు అలవాటు చేయబడి వ్యసనమై విస్తరిస్తోంది. అయితే దానిని వ్యాపారం చేసి లాభార్జనే ధ్యేయంగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారికి కాసుల పంట పండిస్తున్న వైనం.

**-పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్ లు**

**-లాభార్జినే ధ్యేయంగా ఏర్పాటు**

**-కానరాని అధికారుల పర్యవేక్షణ**

**-ప్రజల ప్రాణాలతో చెలగాటమే**

ఒకప్పుడు పట్టణాల్లో, పంచాయితీల్లో భారీ రక్షిత మంచినీటి ట్యాంకులు సుందరమైన రంగులతో తీర్చిదిద్దబడి సురక్షితమైన మంచినీటి పంపిణీ చేస్తూ, కుళాయిల వద్ద బిందెలతో క్యూ ఉండే దృశ్యాలు కనిపించేవి.నేడు ఆ పరిస్థితి పోయింది. కారణం రక్షిత మంచినీటి పంపిణీ అధికారుల పర్యవేక్షణ లేమితో సక్రమంగా జరగడం లేదు.పంచాయతీ పాలకవర్గాలు మరమ్మతులకు గురైన పైప్ లను సరిచేయడంలోనూ నిర్లక్ష్యం వహిస్తూ ఉంటున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. నీటిని సరఫరా చేసే పైపులైనులు దెబ్బతిని ఉండటం, మురికి గుంటల్లో అవి దర్శనమిస్తూ ఆ జలాలను తాగిన వారు వివిధ రకాల రోగాల పాలవుతున్నారు. కలుషిత జలాలతో ముఖ్యంగా అతిసారం, కామెర్లు, కిడ్నీ వ్యాధి, తదితర రోగాలు పట్టిపీడిస్తాయి. కొందరు ఈ వ్యాధిని పడి మృత్యు వాత చెందినవారు లేకపోలేదు.



రుచితో అలవాటు.. ఆపై ఇక వ్యసనమే

ప్రభుత్వం అందించాల్సిన రక్షిత మంచినీటి పథకాలు అంత సురక్షితంగా లేకపోవడం కొందరి స్వార్థపరులకు వరంగా మారుతుంది. వాటర్ ప్లాంట్లకు సక్రమంగా అనుమతులు లేకున్నా, ఇబ్బడి ముబ్బడిగా ఏర్పాటు చేస్తున్నారు. మినరల్ శుద్ధి జలాలు అంటూ ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకొని త్రాగునీటి అవసరత ఉన్నవారి వద్దకే వెళుతూ చిన్నగా తీయనైన రుచితో అలవాటు చేస్తున్నారు. ఏ ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దకే కమ్మటి నీరు క్యాన్ల రూపంలో వస్తువు ఉండటం అది కాస్త వ్యసనమైపోయింది. వాస్తవానికి స్వచ్ఛమైన నీటికి ఎటువంటి రుచి ఉండదు. అయితే మినరల్ వాటర్ అంటూ చెప్పుకొస్తున్న ఈ జలాలు మాత్రం రుచిగా ఉంటున్నాయి. నీటిని శుద్ధి చేసే వివిధ రకాలైన ప్రాసెసింగ్ లో రుచి వచ్చేట్టుగా పలు కెమికల్స్ కలుపుతారు. అవి రుచిని ఇస్తాయి కానీ వివిధ రకాల వ్యాధులకు కారకాలు అవుతాయి అని వైద్య విశ్లేషకుల వాదన.అనంతసాగరం మండలంలోని ప్రభుత్వ అజమాషి కింద ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్ లు 10 వరకు ఉన్నాయి. ఇక వైయస్సార్ సుజల క్రింద 23 ప్లాంట్లు వివిధ పంచాయతీల్లో ఏర్పాటు చేసి ఉన్నారు. ప్రైవేటు యాజమాన్యంలో మరికొన్ని వాటర్ ప్లాంట్ లు ఉన్నాయి. వైద్య, ఆర్డబ్ల్యూఎస్, ఆహార సంరక్షణ శాఖ, పంచాయితీ శాఖల అధికారులు 15 రోజులకు ఓసారి, లేకుంటే కనీసం నెలకు ఒకసారి నీటిని ఫ్లోరిన్ శాతం ఇతర మినరల్స్ ఎంత ఉన్నాయి అన్నది ల్యాబ్ కు పంపి పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అయితే అధికారుల సమన్వయ లోపంతో అటువంటి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవనే చెప్పాలి. సోమశిల లో వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడు. ప్లాంటుకు సరైన అనుమతి లేకున్నా, మరో అడుగు ముందుకు వేసి ఏకంగా వాటర్ ప్యాకెట్లను తయారు చేస్తూ అనతి కాలంలోనే లక్షలు ఆర్జించాడు. ప్లాంట్ నిర్వహణ కోసం విద్యుత్ చౌర్యానికి కూడా పాల్పడుతున్నాడు అన్న విమర్శలు ఉన్నాయి. గతంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు ప్లాంటును సందర్శించి మొదటి తప్పిదముగా స్వల్ప రుసుముతో సరిపెట్టారు. ఈ తరహాలో మండలంలో పలుచోట్ల నాణ్యతకు తిలోదకాలు ఇచ్చి, ఎటువంటి సాంకేతిక ప్రమాణాలను పాటించకుండా ధనార్జనే ధ్యేయంగా సాగిపోతున్నారు.శుద్ధి జలాలు కాక శుద్ధ,కలుషిత నీటితో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇకనైనా ఆయా శాఖ అధికారులు ఈ తరహా వ్యాపారంపై కొరడా జులిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బూడిదగుంటతో......దేవర దిబ్బ గిరిజన బ్రతుకులు బుగ్గి

**-పునరావాసం కల్పించమని వేడుకుంటున్నా...**

**పట్టించుకోని ఏపీ జెన్కో**

**-తినే తిండి ,పీల్చే గాలి, అంతా బూడిదమయం.**

**-గాలివాటం ఇస్తే కాలనీ అంతా బూడిదే.**

**-10 సంవత్సరాలగా బూడిదలో బతుకుతున్న గిరిజన కాలనీవాసులు.**



2లో...

## జిల్లాలో పలు చోట్ల కార్డన్ సర్చ్

**-31 బైకులు స్వాధీనం**

**-ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్**



నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్):జిల్లా వ్యాప్తంగా పోలీసులు కార్బన్ సర్చ్ ఆపరేషన్ ను నిర్వహిస్తున్నారు. పోలీసు అధికారులు నిర్వహించిన ఈ తనిఖీల్లో అనుమానస్పదంగా ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతోపాటు సరైన పత్రాలు లేని 31 బైకులను స్వాధీనం చేసుకున్నారు . ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టుటకు ఆయా స్టేషన్ పరిధిలలో సమస్యాత్మక ప్రాంతాలలో కార్డన్ సర్చ్ ఆపరేషన్ ను నిర్వహిస్తున్నామన్నారు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి ఈ కార్డన్ సర్చ్ ఉద్దేశమన్నారు. ఆపరేషన్ లక్ష్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం జరుగుతుందన్నారు. ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఆయా

## అక్షర శిఖరానికి అశ్రునివాళి - కాకర్ల



వింజమూరు (మేజర్ న్యూస్)పత్రికా సామ్రాజ్యాధినేత అక్షర శిఖరమైన చెరుకూరి రామోజీరావు మృతి పట్ల ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు సురేష్ సతీమణి లక్ష్మీ ప్రవీణ కుమార్తె కాకర్ల తో కలిసి రామోజీ స్వగృహానికి వెళ్లి ఫిలిం సిటీ లోని ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు రామోజీరావు జర్నలిజం రంగంలో అడుగుపెట్టి నూతన వరవడిని సృష్టించి ఎన్నో అద్భుత కార్యక్రమాలను చేపట్టారన్నారు అలాగే ఎన్నో సంస్థలను ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉపాధి కల్పించినారున్నారు అలాంటి గొప్ప వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబులరెడ్డి తదితరులు ఉన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

**దేశ చరిత్రలోనే అపూర్వమైన ఘట్టం**

**వరుసగా మూడో సారి ప్రధాని అయిన రెండో వ్యక్తి**

**నరేంద్ర మోడీ**

**ప్రధాని ప్రమాణ స్వీకారం సందర్భంగా మిఠాయిలు**

**పంచిన బీజేవైఎం జిల్లా కార్యదర్శి కారుమంచి నరేష్.**





**కలువాయి,మేజర్ న్యూస్ )జూన్ 9 :** కలువాయి మండలం దాచూరు గ్రామంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా తిరుపతి జిల్లా కార్యదర్శి కారుమంచి నరేష్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇంతటి అపూర్వ విజయం అందించిన ప్రజలకు, ఎన్డీఏ మిత్రపక్షాలైన టిడిపి, జనసేన నాయకులకు, కార్యకర్తలకు భారతీయ జనతాపార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పీర్ల సోమయ్య యాదవ్, దాచూరు ఉపసర్పంచ్ ఉండేలా శ్రీనివాసులు రెడ్డి, నర్ల దొరబాబు, రామ్మోహన్, పెంచల స్వామి, జితేంద్ర మరియు టిడిపి,బిజెపి,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారానికి నెల్లూరు నేతలకు ఆహ్వానం



**నెల్లూరు రూరల్( మేజర్ న్యూస్)** 2024 సార్వత్రిక ఎన్నికల్లో భారత దేశ ప్రధానిగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భంగా నెల్లూరు నేతలు ఆహ్వానం రావడంతో జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యువమోర్చా నేత అశోక్ నాయుడు తదితరులు ఆదివారం చెన్నై నుండి ఢిల్లీకి విమానంలో బయలుదేరారు ఢిల్లీ నుండి ఆహ్వానం రావడంతో బిజెపి నేతలు సంబరాలు చేసుకున్నారు

# బూడిదగుంటతో......దేవర దిబ్బ గిరిజన బ్రతుకులు బుగ్గి



**ముత్తుకూరు ( మేజర్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థ దామోదరం సంజీవయ్య ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం బూడిదగుంటమూలంగా సమీపంలోని గిరిజన గ్రామాల బతుకులు బుగ్గిపాల అవుతున్నాయి . పైన పురం గ్రామపంచాయతీ పరిధిలో దేవర దిబ్బ కాలనీ సమీపాన ఈ యాష్ పాండ్ నిర్మాణం జరిగి ఉంది. సుమారు 110 ఎకరాల్లో నిర్మితమై ఉన్న ఈ బూడిదగుంటమూలంగా కాలుష్యం పెరిగిపోయింది. మూడు దశల్లో విద్యుత్ ఉత్పత్తి సాగిస్తున్న ఏపీ జెన్కో సంస్థ బూడిదను ఈ గుంటలోకి విడుదల చేస్తుంది. మొదటిదశ 1600 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి సాగించిన ఏపీ జెన్కో దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని పెంచుకుంటూ వచ్చింది. అదే రీతిలో బూడిదగుంట నిర్మాణాన్ని కూడా పెంచింది. ఈ నేపథ్యంలో విదేశీ స్వదేశీ బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి సాగుతున్న తరుణంలో బూడిదగుంటలు నిండిపోతున్నాయి. బూడిద వల్ల సమీప గ్రామాలు కాలుష్యంతో అల్లాడిపోతున్నాయి. యాష్ పాండ్ నిర్మాణం పక్కనే ఈ బూడిద గుంట వల్ల సుమారు 100 గిరిజన కుటుంబాలు నరకం అనుభవిస్తున్నాయి. ఈ కాలనీలోకి బూడిద అంతా గాలివాటానికి వీస్తుంది. దీంతో తినే తిండి పీల్చే గాలి సర్వం బూడిద మయంగా మారిపోయింది. చిన్నపిల్లలు అనేక రోగాలకు బలవుతున్నారు.

**ప్రజావాసం కల్పించమని వేడుకుంటున్నా పట్టించుకోరు.......**

యాష్ పాండు దగ్గరనుంచి గిరిజన కాలనీ తరలించి మరోచోటకు పునరావాసం కల్పించాలని ఆ గిరిజన కుటుంబాలు గత పది సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇస్తున్న పట్టించుకునే నాధుడు లేడు. చిన్నపిల్లలు కాలుష్యం మూలంగా రోగాలకు గురవుతున్నారు. వేసవికాలంలో వారు పడుతున్న బాధలు అంతా అంతా కాదు. ఏపీ జెన్కో అధికారులకు పలుమార్లు అర్జీలు ఇచ్చినా కూడా ఇప్పటివరకు అతిగతి లేదు. బూడిద కాలుష్యంతో చర్మవ్యాధులు ఎక్కువవుతున్నాయి. రెక్కాడితే కానీ డొక్కాడని ఈ పేద గిరిజన బతుకులు అనేక రోగాలతో సతమతమవుతున్నాయి. ప్రధానంగా గజ్జి ,తామర, లాంటి వ్యాధులు వస్తున్నాయి. పునరావాసం కల్పించి మా జీవితాలు కాపాడమని గిరిజనలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ కార్యరూపం దాల్చడం లేదు. దీనికి తోడు జీవన భృతి కోల్పోయారు. ఇటీవల వారం రోజుల క్రితం స్థానిక సర్పంచ్ కావలి విజయ్ కుమార్ నేతృత్వంలో గిరిజన కుటుంబాలు రెవిన్యూ శాఖను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పునరావాసం కల్పించాలని అదే విధంగా అప్పటివరకు ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారులు వినతి పత్రం తీసుకొని సమాధానం చెప్పారు తప్ప రికార్డు పరంగా అమలు కాలేదు.

# పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం





**నెల్లూరు రూరల్( మేజర్ న్యూస్)** ప్రముఖ సినీ నటుడు పిఠాపురం శాసనసభ్యులు గా ఎన్నికైన పవన్ కళ్యాణ్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ సాంగ్ రాష్ట్ర అధ్యక్షుడు జనసేన నేత టోనీ బాబు ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు రెడ్ క్రాస్ లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా టోనీ బాబు మాట్లాడుతూ తగ్గి నెగ్గిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని తన సొంత నిధులను సమాజ శ్రేయస్సు కొరకు వీక్షించే ఉన్నత వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని సమాజంలో ఉన్నంతకాలం పవన్ వెంటే ఉంటామని అన్నారు సుమారు 50 మంది యువత రక్తదానం చేశారు ఈ సందర్భంగా ప్రముఖ సంపాదకుడు ,నిర్మాత ,ఈనాడు గ్రూప్ సంస్థ చైర్మన్ రామోజీరావుకు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు విశాంతంగా రెడ్ క్రాస్ సిబ్బంది టోనీ బాబుకు శాలువాతో ఆత్మీయ సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సిబ్బంది అజయ్ బాబు రెడ్ క్రాస్ సభ్యులు హరి గల సాయిరాం వీర మహిళ లక్ష్మీ సుధాకర్ తదితర పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పాల్గొన్నారు

# ఎన్డిఏ కూటమి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ.



**కలువాయి, (మేజర్ న్యూస్ )జూన్ 9 :** కలువాయి మండలకేంద్రంలోని అరుంధతీయవాడ నందు విజయోత్సవ ర్యాలీని ఎన్డిఏ కూటమి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కూటమిలో భాగమైనటువంటి టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు కలిసి సాయిబాబా గుడి నుండి విజయోత్సవ ర్యాలీని అరుంధతీయవాడ మీదుగా కలువాయమ్మ దేవస్థానం వరకు నాయకులను పూలవర్షంతో బాణాసంచా కాలుస్తూ మేళతాలలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండలధ్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, వెంకటగిరి నియోజకవర్గం కార్యదర్శి గడ్డం కిషోర్ రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు చల్లా శ్రీనివాసరెడ్డి (చిన్నబుజ్జిరెడ్డి )నాయకులు రఘురామిరెడ్డి, దండు పెంచలయ్య (డిపి )మండల యూత్ నాయకులు చల్లా శివారెడ్డి ఐ టిడిపి మండల అధ్యక్షులు ముక్కు సూర్య గౌడ్, జనసేన మండల అధ్యక్షులు పెరంకొండ మనోహర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సూరిపోగు నరసింహులు, ముక్కు సురేష్ గౌడ్, ముక్కు సుధీర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

## మొక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** మండలంలోని పెనుబల్లి గ్రామంలో కూటమి నెల్లూరు జిల్లా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా మొక్కులు తీర్చుకున్న నాయకులు. పెనుబల్లి గ్రామంలో ఉన్న రామాలయం దేవాలయం దగ్గర 101 కొబ్బరికాయలు , హరిజనవాడ లో ఉన్న చెన్నకేశవ దేవాలయం వద్ద 101 కొబ్బరికాయలు మరియు అరుంధతివాడ లో ఉన్న మాతమ్మ దేవాలయం వద్ద 101 కొబ్బరికాయలు మొత్తం 303 కొబ్బరికాయలు కొట్టి , ప్రసాదాలు పంచి పెట్టి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. పై కార్యక్రమంలో ఉప్పల మహేంద్ర, వినయ్ నారాయణ, తాతా సురేంద్ర, గోపి, శ్రీనివాసులు, నరేష్, కిరణ్, శివారెడ్డి, సుబ్బయ్య, గుమ్మా సుధాకర్, గుమ్మా మధు, మహీధర్ రెడ్డి , హరికృష్ణ, పెంచలయ్య, పవన్, శ్యామ్, మణి, కేశవులు, గోపాల్, సలీం, నాయుడు, రవీంద్ర, రాజేష్, రియాజ్, అల్లా బక్షు, మహిళలు, యువత, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోవూరు నియోజకవర్గంలో ఇక్కడ ఎన్డీఏ కూటమికి 98% మెజారిటీ



**(ఇందుకూరుపేట మండలం సూర్య మేజర్ న్యూస్)** కోవూరు నియోజకవర్గంలో సముద్రతీర ప్రాంతాలలో కొన్ని బూతులలో శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి భారీ మెజారిటీతో రావడంపై అక్కడే మత్స్యకారులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు కళ్యాణ్ రెడ్డితో మత్స్యకారులు మాట్లాడుతూ కృష్ణాపురం గ్రామంలో ఎన్డీఏ కూటమికి 769 ఓట్లు రాగా, వైసీపీకి 10 ఓట్లు మాత్రమే వచ్చి అక్కడ 98% మెజారిటీ రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసింహ మరియు మత్స్యకార నేతలు పాల్గొన్నారు.

## ఇందుకూరుపేట మండలంలో దువ్వూరు కళ్యాణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు



**(ఇందుకూరుపేట మండలం సూర్యా మేజర్ న్యూస్)** కోవూరు నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ప్రస్తుత శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలుపు కోసం, నిద్రలేమి రాత్రులతో గడిపి, అలాగే నాయకులని ఒకే తాటిపై నడిపించి, అత్యధిక మెజారిటీతో గెలిపించిన యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డిని గంగపట్నం నుండి తెలుగుదేశం, బిజెపి నాయకులు కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా దువ్వూరు కళ్యాణ్ రెడ్డికి పుష్పగుచ్ఛము ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాసేపు వారితో దువ్వూరు కళ్యాణ్ రెడ్డి మాట్లాడారు. మండలంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి మంచి పేరు వచ్చే విధంగా అందరూ పని చేయాలని దువ్వూరు కళ్యాణ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చేవూరు కళ్యాణ్ రెడ్డి, కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అత్యధిక మెజారిటీ రావడంపై అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు

**(ఇందుకూరుపేట మండలం సూర్య మేజర్ న్యూస్)** నెల్లూరు జిల్లాలో ఇందుకూరుపేట మండలంలో వెలసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన, శక్తిపీఠమైన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద కోవూరు నియోజకవర్గంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అత్యధిక మెజారిటీ గెలుపొందిన సందర్భంగా గంగపట్నంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ, బీజేపీ నాయకులు టెంకాయలు కొట్టి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గం శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలుపుకై అందరము కష్టపడి సుమారు 830 ఓట్లు వైసిపి మీద కూటమి మెజార్టీ వచ్చిందని అని తెలిపారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో సుమారు 1288 ఓట్లు వైసీపీ అత్యధిక మెజారిటీ ఉందని , ఇప్పుడు కూటమి 830 మెజార్టీ తేవడంలో అందరి శ్రమ ఉందని అన్నారు. అలాగే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలుపులో అమ్మవారి ఆశీస్సులు కూడా ఉన్నాయని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో చేవూరు కళ్యాణ్ రెడ్డి,



శ్రీనివాసులు రెడ్డి, బిజెపి నాయకులు కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, ఇందుకూరుపేట మండలంలో దళిత నాయకురాలు చింతల విజయ మరియు వారి అనుచరులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెద్ద మనిషి ముసుగువేసుకుని ఆదాల అరాచకాలు





## ...రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు (మేజర్ న్యూస్)**ఆదాల ప్రభాకరరెడ్డి పెద్దమనిషి ముసుగేసుకున్న భ్రష్టుడని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ అనేకమంది టిడిపి కార్యకర్తలపై తనకు మద్దతు ఇవ్వలేదని పిడి యాక్ట్ , రౌడీ షీట్ , హత్యాయత్నం, ఎస్సీ అట్రాసిటీ కింద కేసులు పెట్టించాడని అన్నారు. పెద్దమనిషి ముసుగులో నీచమైన రీతిలో సోషల్ మీడియాలో తనమీద , తన కుటుంబం మీద అన్యాయంగా తప్పుడు పోస్టులు పెట్టించాడని చెప్పారు. తనను రెచ్చగొట్టేవిధంగా చేసినా తాను శాంతంగానే ఉన్నానని అన్నారు. ప్రజలు సరైన రీతిలో అలాంటివారికి బుద్ధిచెప్పారని అన్నారు. టిడిపి కార్యకర్తలు కూడా , వైసిపి నేతల ఇళ్లముందు కవ్వింపు చర్యలకు దిగితే సహించనని హెచ్చరించారు. వాళ్ళు తప్పుడు పనులు చేశారని మీరూ చేస్తారా అని మందలించారు. వైసిపి నేతల ఇళ్లముందు, ఆఫీసులు ముందు కట్టిన తన అభినందనల ఫ్లెక్సీలను వెంటనే తీసేయాలని హెచ్చరించారు. ఇలాంటి చర్యల వల్ల ప్రయోజనంలేదన్నారు. గెలుపు మనకు మంచినే నేర్పాలని అన్నారు. వైసిపి నేతలను, కార్యకర్తలను రెచ్చగొట్టేట్టు వ్యవహరిస్తే , దూరం పెడతానని అన్నారు. వాళ్ళు తప్పుచేస్తే చట్టప్రకారం కఠినంగానే వ్యవహరిస్తానని స్పష్టం చేశారు.. ఆ పార్టీలో మాఫియా గ్యాంగులు , ఇకనైనా తప్పుడు వ్యాపారాలు మానుకోవాలని హెచ్చరించారు. ఆదాల ప్రభాకర్ రెడ్డి చేసినట్లు తామకక్ష సాధింపు చర్యలకు పాల్పడమని కోటంరెడ్డి పేర్కొన్నారు. రెచ్చగొట్టే చర్యలకు ఎవరు పాల్పకూడదని టిడిపి కార్యకర్తలకు కోటంరెడ్డి సూచించారు

# విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు





**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు వనంతోపు సెంటర్ కొండాయపాలెం జనహిత వాత్సల్య ఆశ్రమం నందు విద్యనభ్యసిస్తూ మంచి మార్కులు సాధించిన 18 మంది విద్యార్థినీ విద్యార్థులను అభినందించడంతోపాటు ఒక్కొక్క విద్యార్థికి 1000/- రూపాయలు వంతున ప్రోత్సాహక బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఏపీ హంస ( హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు మాట్లాడుతూ 10 మంది విద్యార్థులకు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ అధికారి బాలకృష్ణారెడ్డి , ఇద్దరు విద్యార్థులకు సబ్ ట్రెజరీ అధికారి రమణ రావు, ఒక విద్యార్థికి కమల్ కిరణ్ ఎఓ , ఇద్దరు విద్యార్థులకు పబ్లిక్ హెల్త్ నర్స్ సక్కుబాయమ్మ గ, 3 ముగ్గురు విద్యార్థులకు హెల్త్ సూపర్వైజర్ వసంత మంచి మార్కులు సాధించిన వాత్సల్య విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. విద్యాభివృద్ధిలో సహాయం చేస్తున్న దాతలు అందరిని అభినందించడం జరిగింది, అనంతరం గూడూరు సబ్ ట్రెజరీ అధికారి ఎస్కే మక్సుద్ 5000 రూపాయలతో ప్రొవిజన్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా టీం నిర్వాహకులు పరిమళ, రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు ఖాదర్ మస్తాన్ గారు, ఆశ్రమ చార్టెడ్ అకౌంటెంట్ దుర్గాప్రసాద్ గారు, సాఫ్ట్వేర్ ఇంజనీర్ వెంకట సాయి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# “ఆనం”కు మంత్రివర్గంలో ఛాన్స్‌దక్కేనా....

## -ఆత్మకూరు వాసుల ఆకాంక్ష ఫలించేనా.....

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంనుండి తెలుగుదేశం అభ్యర్థిగా ఇటీవల ఎన్నికల్లో పోటీచేసి ఘనవిజయం సాధించిన మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి మంత్రివర్గంలో అవకాశం లభించనుందని, నీటిపారుదల శాఖ మంత్రి కానున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. చంద్రబాబునాయుడు కూడా ఆనం మంత్రివర్గ అవకాశాన్ని పరిగణనలోకి తీసుకున్నారని, ఆత్మకూరు ప్రజలు బలంగా కోరుకుంటున్న ఆనంకు మంత్రిపదవి ఆకాంక్ష నెరవేరనుందని భావిస్తున్నారు. ఆనం రామనారాయణరెడ్డి చిరుప్రాయంలోనే శాసనసభ్యులు కావడం, పలుదపాలు శాసనసభ్యులుగా ఎన్నికకావడం, ఏ నియోజకవర్గానికి వెళ్ళి పోటీచేసినా విజయం కైవసంచేసుకోవడం, పలుదపాలు పలువురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పనిచేయడంతోపాటు ప్రధానమైన, ముఖ్యమైన, కీలకమైన ఆర్థికశాఖామంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వ్యవహరించి విజయవంతంగా మూడు బడ్జెట్‌లను ప్రవేశపెట్టిన ఘనత దక్కించుకున్న ఆనం రామనారాయణరెడ్డికి ఈదపా వైసిపికి కంచుకోటగా ఉన్న, మరో పులివెందుల అని ఆపార్టీవారు చెప్పుకుంటుండే ఆత్మకూరులో అందరి అంచనాలను తారుమారుచేసి టిడిపి అభ్యర్థిగా ఘన విజయం సాధించడం, ఆదశాబ్దాల అనంతరం ఆత్మకూరు గడ్డపై తెలుగుదేశం జెండాను రెపరెపలాడించడంతో ఆనంకు చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని, ఇలాంటి అనుభవజ్ఞులు, సీనియర్, పాలనాసమర్థత కలిగిన నేతలకు సముచిత స్థానం మంత్రివర్గంద్వారా కల్పిస్తారన్న ప్రచారం జరుగుతుండడంతోపాటు రాజకీయవిశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. శాసనసభాపతి(అసెంబ్లీస్పీకర్ పదవికి ఆనం పేరు పరిశీలించారని, అయినా మంత్రిపదవికే ప్రాధాన్యత ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఆనం రామనారాయణరెడ్డి 1983లో యువప్రాయంలో తలవని తలంపుగా రాజకీయరంగప్రవేశం చేసి ఎన్.టి.రామారావు సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. అప్పట్లో నెల్లూరు టిడిపి అభ్యర్థిగా రామనారాయణరెడ్డిని, ఆత్మకూరు టిడిపి అభ్యర్థిగా ఆయన తండ్రి ఆనం వెంకటరెడ్డిని ఎన్టీయార్ నిర్ణయించగా రెండుచోట్లా తండ్రీ,తనయులు విజయం సాధించారు. ప్రప్రథమంగా శాసనసభ్యులుగా అసెంబ్లీలో అడుగుపెట్టిన రామనారాయణరెడ్డికి ఎన్.టి.రామారావు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సుకౌన్సిల్ చైర్మెన్ పదవి ఇచ్చి క్యాబినెట్ హోదా కల్పించారు. రామనారాయణరెడ్డి 1985, 1999, 2004, 2009,2019,2024 సంవత్సరాల్లో రాపూరు,ఆత్మకూరు, వెంకటగిరి, ఆత్మకూరుల్లో పోటీచేసి శాసనసభ్యులయ్యారు. అన్నిచోట్ల ఆయన సమర్థవంతంగా ఎమ్మెల్యే విధులు నిర్వహించగా ఆత్మకూరులో కాంగ్రెస్ హయాంలో శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహించిన సమయంలో అనూహ్యంగా దాదాపు 3600కోట్ల రూపాయలతో అభివృద్ధిని పరుగులు తీయించారు. జిల్లా వైద్యశాల, పలు విబిన్న విద్యాసంస్థలు, రెవిన్యూడివిజన్, మున్సిపాలిటీ, రోడ్లు, భవనాలు, సాగు,తాగునీటి ప్రాజెక్టులు తదితరాలను సాధించి ఆత్మకూరు ప్రజల మదిలో



అభివృద్ధిప్రధాతగా నిలిచారు. దాంతోనే ఈదపా ఎన్నికల్లో ఆయన ఆత్మకూరులో ఘన విజయం సాధించగలిగారు. ఆయన ఎన్టీయార్ హయాంలో రోడ్లుభవనాలశాఖ మంత్రిగా, వైఎస్ఆర్ హయాంలో ఐఅండ్‌పిఆర్ మంత్రిగా, రోశయ్య హయాంలో మున్సిపల్‌శాఖామంత్రిగా, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో ఆర్థికశాఖామంత్రిగా వ్యవహరించారు. గత ఐదేళ్ళుగా ఆత్మకూరులో టిడిపికిఇన్‌చార్జ్‌లేక ఆపార్టీశ్రేణులు స్థబ్ధతగా ఉన్న తరుణంలో గత ఏడాది తెలుగుదేశం జాతీయప్రధానకార్యదర్శి నారాలోకేష్‌బాబు యువగళం పాదయాత్రను నెల్లూరులో నిర్వహించాల్సి రావడం, అందునా ఆత్మకూరు నియోజకవర్గంలో ఆరంభం కావాల్సి ఉండగా అప్పటికే అధికారపార్టీపాలనావిధానాలపై ధ్వజమెత్తి తిరుబాటుబావుటా ఎగురవేసిన రామనారాయణరెడ్డిని చంద్రబాబునాయుడు ఆహ్వానించి ఆత్మకూరులో యువగళం పాదయాత్ర నిర్వహణాబాధ్యత తీసుకోవాలని కోరగా అంగీకరించారు. 3రోజులపాటు ఆత్మకూరు నియోజకవర్గంలో లోకేష్‌బాబు పాదయాత్రను దిగ్విజయవంతం చేశారు. ఈవిధమైన అపారఅనుభవశాలి, సీనియర్‌నేత, అత్యంత పాలనాసమర్థత కలిగిన రామనారాయణరెడ్డిని ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న చంద్రబాబునాయుడు గుర్తించి తప్పకుండా మంత్రిపదవి ఇస్తారని, తగిన ప్రాధాన్యత ఉంటుందని, కీలకమైన జలవనరులశాఖను అప్పగిస్తారని అందరూ భావిస్తున్నారు. ఆత్మకూరు ప్రజల ఆకాంక్షలను చంద్రబాబునాయుడు పరిగణనలోకి తీసుకుంటారని, రామనారాయణరెడ్డి సమర్థత, అనుభవంలను గుర్తించి సముచితస్థానం కల్పిస్తారని, మంత్రిపదవికి ఎంపికచేస్తారని అందరూ భావిస్తూ గంపెడాశలతో ఉన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం.



**చేజర్ల, మేజర్ న్యూస్:**మండల కేంద్రమైన చేజర్ల గ్రామంలోని దక్షిణపు వీధి రామాలయం వద్ద ఆదివారం ఉదయం సీతారాముల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య, భక్తుల జయ జయ ద్వానాలు, రామనామస్మరణలతో వైభవపేతంగా జరిగింది. మూడు రోజుల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి గరుడ వాహనంపై రాముల వారిని గ్రామోత్సవం జరిపారు. రెండవ రోజు ఆదివారం స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవానికి గ్రామానికి చెందిన చుండి రామలింగారెడ్డి లక్ష్మిసునీత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం వసంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఘనంగా అచ్చమాంబ పొంగళ్ళు



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని పొంగూరు మాలిచేలో వెలసిన అచ్చమాంబ ఆలయం వద్ద భక్తులు ఘనంగా ఆదివారం పొంగళ్ళు పొంగించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసాలు ఉండి పొంగలి పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కోరికలు తీర్చే కల్పవల్లిగా నెలకొన్న ఈ ఆలయం వద్దకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయం వద్దకు వచ్చినటువంటి భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

# ఆత్మకూరు నియోజకవర్గం

## అక్షర యోధుడు రామోజీరావు నివాళులర్పించిన ఏ ఎస్ పేట టిడిపి నేతలు





**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరు రామోజీరావు అక్షర యోధుడని ఏఎస్ పేట మండల టిడిపి నాయకులు కొనియాడారు రామోజీరావు మృతి పట్ల ఏఎస్ పేట లోని దర్గా సెంటర్లో టిడిపి నాయకులు కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి పూలు చల్లి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు మాట్లాడుతూ సాధారణ జీవితం నుంచి అసాధారణ స్థాయికి ఎదిగిన రామోజీరావు జీవితం నేడు ఎందరికో ఆదర్శమని తెలిపారు రామోజీ రావు సినిమా ఇండస్ట్రీకి ఎంతో సేవ చేశారని జర్నలిజం సాహిత్యం విద్యలో ఆయన అందించిన సేవలకు పద్మభూషణ్ పద్మ విభూషణ్ బిరుదులు ప్రభుత్వం ఇచ్చి గౌరవించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కంచర్ల శ్రీహరి నాయుడు షేక్ జిలాని భాష షేక్ ఖాదర్ బాషా షేక్ ఖాజా మియా మా భాష రహమత్ నవాజ్ యజ్దాని జకీర్ బాబు తదితరులు పాల్గొన్నారు అలాగే ఏఎస్ పేట లోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలు చల్లి సంతాపం తెలియజేశారు

## నాణ్యతగా రోడ్డు పనులు చేయాలి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఆత్మకూరు క్రాస్ రోడ్డు నుండి ఏఎస్ పేట మీదుగా హసనాపురం వరకు చేస్తున్న తారు రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేయాలని ఏఎస్పేట మండల టిడిపి నాయకులు తెలిపారు ఆత్మకూరు నుండి హసనాపురం వరకు తారు రోడ్డు నిర్మాణం కోసం సుమారు 9 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనాయి ఆ నిధులతో రోడ్డు పనులను కాంట్రాక్టర్ చేస్తున్నారు అయితే ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాకు అత్యధికంగా ఇతర ప్రాంతాల నుంచి వాహనాలలో దర్గాకు వస్తూ ఉంటారు ఈ రోడ్డుపై అధికంగా వాహనాలు వస్తూ ఉంటాయని రోడ్డును నాణ్యతగా ఉండే విధంగా చూడాలని వారు కోరారు నాణ్యత లోపించిన నాసిరికంగా పనులు చేసిన విజిలెన్స్ అధికారులకు సమాచారం అందిస్తామని తెలిపారు ఈ మేరకు రోడ్డు పనులను టిడిపి నాయకులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు నాయకులు షేక్ జిలాని భాష షేక్ ఖాజా మియా షేక్ ఖాదర్ బాషా బాబు యస్ దాని తదితరులు పాల్గొన్నారు

# ఉదయగిరి నియోజకవర్గం

## మామిడికాయల లారీ బోల్తా



**జలదంకి, మేజర్ న్యూస్ :-** మామిడికాయల లోడుతో తిమ్మసముద్రం నుంచి వస్తున్న లారీ జమ్మలపాలెం దగ్గర అదుపుత్తపి బోల్తా పడింది. ఆదివారం మామిడీ కాయలు లోడు తిమ్మాసముద్రం నుంచి హైదరాబాద్ కి వెళుతు జలదంకి మండలం లోని జమ్మలపాలెం దగ్గర అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారిలో డ్రైవర్, మరో ముగ్గురు ఉన్నారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపించుకున్నారు.

## కాకర్ల గెలుపుతో మొక్కులు తీర్చుకున్న మాజీ సర్పంచ్



**ఉదయగిరి మేజర్ న్యూస్.** రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఉదయగిరి ఎమ్మెల్యే గా కాకర్ల సురేష్ విజయం సాధించ డంతో ఉదయగిరి మండలంలోని దాసరుపల్లి పంచాయితీ మాజీ సర్పంచ్ సయ్యద్ జమృత్ బేగం జాఫర్ మోదిన్ ఆధ్వర్యంలో ఆదివారం కడప పట్టణంలోని అమీన్ పీర్ పెద్ద దర్గాలో మొక్కులు తీర్చు కున్నారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్రం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ముందంజలో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ ఖాజానవాజ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొండేటి రఘురామిరెడ్డి బ్రదర్స్ రాజీనామా



**నెల్లూరు (మేజర్ న్యూస్)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ సీనియర్ నేత కొండేటి రఘురామిరెడ్డి, గౌరీ రెడ్డి లు రాజీనామా చేశారు. ఈ మేరకు నెల్లూరు నగరంలోని శ్రీహరి నగర్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో తాము ఇక పనిచేస్తామన్నారు. మొదటి నుంచి తాము శ్రీధర్ రెడ్డి కోసమే పనిచేసామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకుంటామన్నారు. తమతో పాటు పలువురు వైసిపి ని వీడి టిడిపి లో చేరుతారన్నారు. ఈ కార్యక్రమంలో కొండేటి గౌరీ రెడ్డి పాల్గొన్నారు.

## భగవద్గీతే అత్యున్నతమైన జ్ఞానం: బ్రహ్మశ్రీ నజీర్ భాష మాస్టర్



**వింజమూరు మేజర్ న్యూస్** ఈ భూమి మీద అత్యున్నతమైన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించే ఏకైక గ్రంథమే భగవద్గీత అని దీనిని సంపూర్ణంగా చదివి,ఇందులో చెప్పిన విధంగా ధ్యానం చేసినచో ప్రతి మానవుడు సంపూర్ణంగా ఎదిగి వారి జీవిత లక్ష్యాన్ని సాధించవచ్చునని గీతా ప్రబోధక్ ట్రస్ట్ చైర్మన్ బ్రహ్మశ్రీ షేక్ నజీర్ భాష అన్నారు వింజమూరులోని శ్రీ వేదవ్యాస వశిష్ట పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం నందు ఆదివారం- ఆత్మజ్ఞానం కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని అద్భుతమైన ఆత్మజ్ఞానం అందించారు. మానవుడు జీవించి ఉన్నప్పుడు భగవద్గీత చదివినచో వారి వారి రంగాలలో అద్భుతంగా రాణించ వచ్చునని కానీ దురదృష్టవశాత్తు శరీరాన్ని వదిలినప్పుడు భగవద్గీతను ఆలపిస్తున్నారని దీనిని మానుకోవాలని చెప్పారు. ఇందులో భాగంగా భగవద్గీత లోని ముఖ్యమైన శ్లోకాలను, వాటి అంతరార్థాలను మానవుడి జీవితానికి ఎలా ఉపయోగపడుతుందో చక్కటి ఉదాహరణతో అద్భుతంగా వివరించారు. గీతా ప్రబోధక్ ట్రస్ట్ సభ్యులు 12 మంది పాల్గొని వారు కూడా గీత యొక్క గొప్పతనాన్ని గూర్చి, వారి అనుభవాలు శ్లోకాలతో అద్భుతంగా వివరించారు మానవుడి జన్మ లక్ష్యము భూమి మీదకు వచ్చిన అత్యంత ముఖ్యమైన పని తనను తాను తెలుసుకొని, పరమాత్మ స్థాయికి ఎదగడమే అని అన్నారు .ఈ లక్ష్యం నెరవేరాలంటే ధ్యానము, సజ్జన సాంగత్యము, శాకాహారంతో పాటుగా భగవద్గీత యొక్క జ్ఞానాన్ని కూడా చక్కగా జీర్ణింప చేసుకోవాలని వారు చెప్పారు. వారితోపాటు వారి యొక్క శిష్య బృందం కూడా చాలా ఉత్సాహంగా, క్రియాశీలకంగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి భగవద్గీత గ్రంథాలను అందించారు మనతో కూడా వచ్చే శాశ్వతమైన తరిగిపోని జ్ఞానం కోసం మనము పాటుపడాలని అప్పుడే మానవ జన్మ సార్థకము అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన ధ్యానులందరికీ శాంతమ్మ గారు చక్కటి ధ్యాన ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిలగుంట, అయ్యప్ప రెడ్డి పాలెం ,కలిగిరి, దుత్తలూరు, వింజమూరు ఇంకా పలు ప్రాంతాల నుంచి దాదాపు 100 మంది ధ్యానులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు అన్ని అనుమతులు తప్పనిసరి-ఎంఈఓ జ్యోతి



**వింజమూరు మేజర్ న్యూస్** ప్రైవేటు పాఠశాలలకు అన్ని అనుమతులు తప్పనిసరిగా ఉండాలని వింజమూరు ఎంఈఓ ఎం జ్యోతి తెలిపారు ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు వింజమూరు మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేశారు పాఠశాలలో పునః ప్రారంభంలోపు ఆ పాఠశాలకు ప్రభుత్వం నిర్దేశించిన అన్ని అనుమతులు ఉన్నాయా లేవా అని తనిఖీ చేసి నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదిస్తామని తెలిపారు ఆ నిబంధనలు ఆ పాఠశాలకు తప్పనిసరిగా రికగ్నిషను పొంది ఉండాలి మౌలిక వసతులు సక్రమంగా ఉండాలి సౌండ్ పొల్యూషన్ లేకుండా ఉండాలి పంచాయతీ పరిమిషను తీసుకొని ఉండాలి స్కూలు రికగ్నేషను రెన్యువల్ చేయించి ఉండాలి తనిఖీ చేసినట్లు ఆమె తెలిపారు మండలంలోని ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేసేందుకు మండల వారీగా బృందాలను ఏర్పాటు చేశారు కమిటీలో ఎంఈఓ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులు ఉంటారని వారి ద్వారా ఈ తనిఖీలు జరిగినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో కాటేపల్లి ప్రధానోపాధ్యాయులు అంకినపల్లి లక్ష్మిరెడ్డి ఆర్కే హై స్కూల్ హెచ్ఎం పి రమేష్ ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ వై మౌనిక తదితరులు ఉన్నారు

## రామోజీరావుకు నివాళులర్పించిన ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్





**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** ఒక పత్రిక ఈనాడు సంపాదకులు చిత్ర నిర్మాత ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీ రావు అకాల మృతికి నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో రఘురాం ముదిరాజ్ నలబోలు బలరామయ్య నాయుడు కిలారి తిరుపతయ్య నాయుడు దద్దులు రమణయ్య అరిగెల సాయి సురేంద్రబాబు రఘురామయ్య రమేష్ శ్రీధర్ రెడ్డి నరసింహారావు తదితర సభ్యులు రాముని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి రామోజీరావు యొక్క సేవలను కొనియాడారు

## పెద్ద మనిషి ముసుగువేసుకుని ఆదాల అరాచకాలు

**-ఆదాల ప్రోత్సాహంతోనే సోషల్ మీడియాలో నా వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ పోస్టింగులు.**

**-అనేకమంది టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారు**

**-అధికారం ఉంది కదా అని ఆదాల లాగా మేము కక్ష సాధింపు చర్యలకు పాల్పడము.**

**-వైసిపి నేతల ఇళ్ల దగ్గర కట్టిన ఫ్లెక్సీలను వెంటనే తీసివేయాలి.**

**-రూరల్ ఎంయల్ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.**



**నెల్లూరు (మేజర్ న్యూస్ )** ఆదాల ప్రభాకరరెడ్డి పెద్దమనిషి ముసుగేసుకున్న భ్రష్టుడని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ అనేకమంది టిడిపి కార్యకర్తలపై తనకు మద్దతు ఇవ్వలేదని పిడి యాక్ట్ , రౌడీ షీట్ , హత్యాయత్నం, ఎస్సీ అట్రాసిటీ కింద కేసులు పెట్టించాడని అన్నారు. పెద్దమనిషి ముసుగులో నీచమైన రీతిలో సోషల్ మీడియాలో తనమీద , తన కుటుంబం మీద అన్యాయంగా తప్పుడు పోస్టులు పెట్టించాడని చెప్పారు. తనను రెచ్చగొట్టేవిధంగా చేసినా తాను శాంతంగానే ఉన్నానని అన్నారు. ప్రజలు సరైన రీతిలో అలాంటివారికి బుద్ధిచెప్పారని అన్నారు. టిడిపి కార్యకర్తలు కూడా , వైసిపి నేతల ఇళ్లముందు కవ్వింపు చర్యలకు దిగితే సహించనని హెచ్చరించారు. వాళ్ళు తప్పుడు పనులు చేశారని మీరూ చేస్తారా అని మందలించారు. వైసిపి నేతల ఇళ్లముందు, ఆఫీసులు ముందు కట్టిన తన అభినందనల ఫ్లెక్సీలను వెంటనే తీసేయాలని హెచ్చరించారు. ఇలాంటి చర్యల వల్ల ప్రయోజనంలేదన్నారు. గెలుపు మనకు మంచినే నేర్పాలని అన్నారు. వైసిపి నేతలను, కార్యకర్తలను రెచ్చగొట్టేట్టు వ్యవహరిస్తే , దూరం పెడతానని అన్నారు. వాళ్ళు తప్పుచేస్తే చట్టప్రకారం కఠినంగానే వ్యవహరి స్తానని స్పష్టం చేశారు.. ఆ పార్టీలో మాఫియా గ్యాంగులు , ఇకనైనా తప్పుడు వ్యాపారాలు మానుకోవాలని హెచ్చరించారు. ఆదాల ప్రభాకర్ రెడ్డి చేసినట్లు తామకక్ష సాధింపు చర్యలకు పాల్పడమని కోటంరెడ్డి పేర్కొన్నారు. రెచ్చగొట్టే చర్యలకు ఎవరు పాల్పకూడదని టిడిపి కార్యకర్తలకు కోటంరెడ్డి సూచించారు.

# కావలి నియోజకవర్గం

# పాదయాత్రగా బయలుదేరిన కందుకూరు తెలుగు తమ్ముళ్లుకు కావలిలో స్వాగతం.



**కావలి మేజర్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించి,నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించబోతున్న సందర్భంగా అలాగే కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరావు భారీ మెజారిటీతో గెలిచినందుకు అభిమానులు మొక్కుబడి తీర్చుకునేందుకు,కందుకూరు అంకమ్మ తల్లి ఆలయం నుంచి తిరుమలకు పాదయాత్రగా శనివారం బయలుదేరారు. ఈ పాదయాత్ర అబ్బూరి వేణు ఆధ్వర్యంలో కావలికి చేరినప్పుడు ఉలవపాడు మండల వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కమిటీ కోఆర్డినేటర్ మందాడి ప్రసాద్ పాల్గొని సంఘీభావం తెలిపారు.
వారికి పాదర్తి నాగరాజు షాప్ దగ్గర వా మ్ మహిళా విభాగ్ చేసివేంద్రం లో చల్లని మజ్జిగ ఏర్పాటు చేసిన పాదర్తి నాగరాజు,పాదర్తి ఉదయ్ కుమార్,చెన్నా కొండల రావు,దుగ్గిశెట్టి హేమలతఈ పాద యాత్రలో అబ్బూరి వేణు,అబ్బూరి చందు, మధిర బ్రహ్మరూప్, పత్తిపాటి పవన్, మద్దెల సాయి, వేములూరి సాయి, వేములూరి బ్రహ్మం, కొంగల సాయి ప్రకాష్, కరేడు నుండి రమణ ఇంకా పలువురు పాల్గొన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పలువురు నాయకులు వీరికి సంఘీభావం తెలిపారు.

## కంచర్ల మురళి నీ ప్రధాని ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం.



**కావలి మేజర్ న్యూస్:** అది పెద్ద జాతీయ ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి దేశ ప్రజలు పట్టం కట్టారు ఆయన పరిపాలన ప్రజలు కోరుకున్నారు. ఆదివారం మిత్రపక్షాలతో కలిపి ఎన్డీఏ ప్రభుత్వ భారత దేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారానికి భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అయిన కంచర్ల మురళీకృష్ణ నాయుడికి ఆహ్వానాన్ని పంపడం జరిగింది. ఈ ఆహ్వానాన్ని ఆయన అందుకొని ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. అనంతరం కంచర్ల మురళి మాట్లాడుతూ, 140 కోట్ల జనాభా ఉన్న అతిపెద్ద లో ఏ కొద్దిమందికి ఇటువంటి అవకాశం వస్తుందని అందులో నేను ఉండడం ఇది దేవుడిచ్చిన ఒక గొప్ప అవకాశం గా భావిస్తున్నాను. ఇది భారతీయ జనతా పార్టీ లోనే సాధ్యమవుతుందని నిరూపించారు నిరూపించారని ఆయన తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం.

### పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షురాలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక కోపరేటివ్ కాలనీలో ఉన్న శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ, జీవో నెంబర్ 19 వెంటనే రద్దు చేయాలని అలాగే విద్యాశాఖ డైరెక్టర్ ప్రవీణ్ ప్రకాష్ ని విధుల నుంచి తప్పించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే జిల్లా అధ్యక్షులు దశరథ రాములు మాట్లాడుతూ, విద్యారంగా పరిరక్షణ కోసం ఏపీ టిఎఫ్ అనునిత్యము పోరాడుతుందని తెలిపారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి హజరత్ మాట్లాడుతూ, సభ్యత్వాన్ని అందరూ ఆగస్టు చివరిలోగా నమోదు చేసుకోవాలని ఎక్కడి మండలాల్లో ఉన్న నాయకులు సభ్యత్వాన్ని నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ మరియు కావలి రూరల్ మరియు జలదంకి, బోగోలు, కొండాపురం, కలిగిరి ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు ఎం రామారావు రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్లు జి కృష్ణయ్య కే నరసింహారావు వివిధ మండలాల నాయకులు మధుసూదన్, సంజీవ్ కుమార్, రమణ కుమార్, హరిబాబు, వైవి నాగేశ్వరరావు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పొంగళ్ళు.

**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం కోవూరు పల్లిలో కనకదుర్గమ్మకు కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలుహనిర్వహించ్చారు .తప్పెట్లు తాళాల మధ్య బాణసంచాతోహపొంగళ్ళు, ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలిచర్ల రాజారెడ్డి పాలిచర్ల శేఖర్ రెడ్డి పాలిచర్ల దయాకర్ రెడ్డి, రేవూరి ప్రకాశం, ప్రభాకర్ ,మురళి రెడ్డి, రవీంద్ర రెడ్డి, క్రాంతి రెడ్డి ,గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగవరపమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయితీ పరిధిలోని కొత్తూరు గ్రామంలోని శ్రీ నాగవరపమ్మ ఆలయంలో గణపతి, లక్ష్మీనారాయణ, మృత్యుంజయ హెూమాలను పండితులు వరాహచలం సాయిరాం చార్యులు ఆధ్వర్యంలో మాలేపాటి నాగేశ్వరరావు ,యారం శ్రీనివాసులు రెడ్డి, మాలేపాటి నాగభూషణం ,నాగేంద్ర ,గంట మల్లి, గున్న మాలకొండయ్య దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి మొక్కుబడును తీర్చుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు డబ్బి రూ శ్రీధర్, శిరీష, అభినయ్ గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జలాశయానికి కొనసాగుతున్న వరద



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** సోమశిల జలాశయానికి గత రెండు రోజులుగా వరద నీటి తాకిడి కొనసాగుతోంది. శుక్రవారం కేవలం 59 క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉండగా, శనివారం అది 500 క్యూసెక్కులకు పెరిగింది.ఆదివారం అది మరింతగా పెరిగి 2900 క్యూసెక్కులుగా నమోదు అయింది. ఆదినిమ్మాయపల్లి పెన్నా రివర్ గేజ్ వద్ద ఇన్ఫ్లో ఐదువేల క్యూసెక్కులు తాకినట్లు తెలుస్తోంది. ఈ వరద సోమవారం ఉదయానికి ప్రాజెక్టుకు చేరుకోనుంది. సోమశిల ప్రాజెక్టు లోతట్టున ఆల్ప పీడన ప్రభావంతో కురుస్తున్న ఓ మోస్తారు వర్షాలతో సమీప ప్రాంత వంకలు కొండ చరియలు నుంచి అనూహ్యంగా వరద నీరు వస్తూ ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. నేటికీ ప్రాజెక్ట్ లోతట్టు పరిసర ప్రాంతాలు మేఘావృతమై ఉంటూ ఉన్న పరిస్థితి. ఈ నేపథ్యంలో ఇన్ఫ్లో మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## విద్యార్థులకు కంప్యూటర్లు పంపిణీ





**మర్రిపాడు మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదివి 550 పైన మార్కులు సాధించిన నెల్లూరు జిల్లాలోని 600 మంది పైగా విద్యార్థులకు ప్రోత్సాహకంగా చంద్ర కంప్యూటర్ వరల్డ్ అధినేత చంద్రశేఖర్ సొంత నిధులతో ఆదివారం కంప్యూటర్లు అందజేస్తున్నారు. ఇప్పటివరకు 300 మంది విద్యార్థులకు కంప్యూటర్లు అందజేశారు. మిగిలిన వారికి త్వరలో అందజేయనున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చంద్ర కంప్యూటర్స్ అధినేత చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ సంస్థ స్థాపించి 35 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతిభను ప్రోత్సహించి,విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుటలో తమ సహకారాన్ని అందజేయాలనే సదుద్దేశంతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కంప్యూటర్లు అందజేస్తున్నామని అన్నారు. ఆదివారం జరిగిన కంప్యూటర్ల బహుకరణ కార్యక్రమంలో కంప్యూటర్ అందుకున్న మర్రిపాడు మండలం చుంచులూరు గ్రామానికి చెందిన కలిశెట్టి జ్ఞాపిక తండ్రి రాజేంద్రకుమార్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడానికి పెద్ద మొత్తంలో నగదు ఖర్చు చేసి చంద్ర కంప్యూటర్ వరల్డ్ అధినేత చంద్రశేఖర్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమం ఎంతో నిరూపమానమైనదనీ,మంచి సదుద్దేశంతో వారు అందజేసిన కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చంద్ర కంప్యూటర్ వరల్డ్ సిబ్బంది,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డీసీపల్లిలో భాజపా సంబరాలు



**మర్రిపాడు మేజర్ న్యూస్:** భారత ప్రధానిగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా డిసిపల్లి గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ మర్రిపాడు మండల నాయకులు సడ్డా.రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేకు కట్ చేసి బానసంచ కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. నరేంద్ర మోడీ దేశంలోని పలు రాష్ట్రాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకున్న నేపథ్యంలో మూడోసారి ఈ పట్టం కట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## పొదలకూరులో రామోజీ రావుకి అశ్రనివాళి..



**పొదలకూరు మేజర్ న్యూస్..**రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీ రావు జీవితం ఆదర్శప్రాయమైనదని పొదలకూరు తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున నాయుడు అన్నారు. రామోజీరావు హఠాన్మరణం తో స్థానిక తెదేపా పార్టీ కార్యాలయంలో వారు నివాళుల సభ ఏర్పాటు చేశారు. తొలుత రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రామోజీ మచ్చ లేని చంద్రుడు లాంటి వారని అన్నారు. ఆయన అడుగు పెట్టిన ప్రతి రంగంలో విజయం సాధించారన్నారు. నేటి తరం యువతకు ఆయన జీవితం ఆదర్శప్రాయమన్నారు. రాష్ట్రంలో కొత్త పార్టీ ఏర్పాటు అవుతున్న వేళ ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## సముద్ర తీర ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలి.

## సి ఓ ఓ రాజన్ బాబు .

**ముత్తుకూరు, జూన్ 8 మేజర్ న్యూస్..** సముద్ర తీర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండి సముద్ర జీవుల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అదాని కృష్ణపట్నం పోర్టు సి ఓ ఓ రాజన్ బాబు అన్నారు. శనివారం అధాని కృష్ణపట్నం పోర్టులో ప్రపంచ మహా సముద్రాల దినోత్సవం సందర్భంగా అదాని కృష్ణపట్నం పోర్టు మెరైన్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన బీచ్ క్లీనింగ్ కార్యక్రమానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. అదేవిధంగా బీచ్ క్లీనింగ్ చేపట్టారు. సముద్ర జలాలు శుభ్రంగా ఉన్నప్పుడే అందులోని జీవరాశుల మనగూడ ఉంటుందని దీంతో పర్యావరణం బాగుండడం తోపాటు మహాసముద్రులు విలువ భావితరాలకు తెలుస్తుందన్నారు. 2008 జూన్ 8న ఐక్యరాజ్యసమితి ప్రపంచ మహాసముద్రాలు దినోత్సవం అధికారికంగా గుర్తించిందన్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ రజిత గార్గ్ మహాసముద్రాలు విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ సాహు, గణేష్ శర్మ, వెంకటేష్ భాస్కరన్, మృత్యుంజయ రామ్, జునీద్, వివిధ విభాగాలు హెచ్వోడీలు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

**ముత్తుకూరు జూన్ 9 (మేజర్ న్యూస్)** ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ నేపద్యంలో పెళ్లకూరు రవీంద్రారెడ్డి కోచింగ్ సెంటర్( పి ఆర్ ఆర్ ట్యూషన్) నందు 1992-1995 విద్యా సంవత్సరంలో బీకాం చదివిన పూర్వ విద్యార్థులు ఒకే వేదిక పైన చేరుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. దాదాపు 32 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరికొకరు సంభాషించుకున్నారు. అదేవిధంగా సంబరాలు నిర్వహించారు. ప్రస్తుతం ఏరంగాల్లో స్థిరపడి ఉన్నారు అనే విషయంపై చర్చించుకుని మాట్లాడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి విజయం పట్ల టిడిపి పూజలు.

**ముత్తుకూరు, జూన్ 9 ( మేజర్ న్యూస్)** సర్వేపల్లి నియోజకవర్గం శాసనసభ్యులుగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విజయం సాధించగా ఆదివారం బ్రహ్మ దేవం గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగినాయి. స్థానిక గ్రామ దేవత పెద్ద గూడెమ్మ ఆలయం నందు పూజలు చేశారు. అమ్మవారికి విశేష పుష్పాలంకరణ చేయడం జరిగింది. బాణసంచా పేల్చారు. పార్టీ సాంకేతిక విభాగం నిర్వాహకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అలిముత్తు , మాజీ ఎంపీపీ దీనయ్య , పార్టీ కార్యకర్తలు దాసరి శివ ప్రసాద్, జయరామయ్య, వెంకటేశ్వర్లు, మేకల శివకుమార్ గ్రామస్తులు హాజరయ్యారు. 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## నందవరంలో కేంద్ర బలగాల కవాతు



**మర్రిపాడు మేజర్ న్యూస్:**మర్రిపాడు మండలం నందవరం గ్రామంలో ఆదివారం ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర బలగాలతో కావాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గ్రామస్తులందరూ ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలని సూచించారు.

గ్రామాల్లో ఎవరైనా అల్లర్లు సృష్టించి దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల వరకే పార్టీలని, అనంతరం అందరూ కుటుంబ సభ్యులు లాగ ఉండాలని కోరారు.

గొడవలకు పాల్పడితే చర్యలు ఈ కార్యక్రమంలో మర్రిపాడు ఏఎస్సై భాస్కర్, పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

# అధికారుల్లో రెడ్ బుక్ టెన్షన్


**నెల్లూరు (మేజర్ న్యూస్ ).** వైసీపీ అధికారం లో ఉన్నప్పుడు టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన అధికారులు పై- టీడీపీ టార్గెట్ పెట్టుకున్న అధికారులకు ఇబ్బందేనా..... ? రెడ్ బుక్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారుల్లో కొంత మందికి గుబులు పుట్టిస్తున్న అంశం.వైసీపీ పార్టీ హయాంలో కొంత మంది అధికారులు గీత దాటి మరీ వ్యవహరించారు.తెలుగుదేశం పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెట్టడంతో పాటు అక్రమ అరెస్టులు చేశారని వారినెవ్వరిని వదిలి పెట్టేది లేదని అందరి పేర్లూ రెడ్ బుక్‌లో ఉన్నాయని నారా లోకేష్ హెచ్చరిస్తూ వస్తున్నారు.ఇలా హెచ్చరిస్తున్నారని చెప్పి సీఐడీ అధికారులు కోర్టులో కూడా పిటిషన్ వేశారు. చంద్రబాబు బెయిల్ రద్దు వాదనల సమయంలో సుప్రీంకోర్టులోనూ వినిపించారు. ఇప్పుడు ఆ రెడ్ బుక్ అమలు చేసేందుకు అవకాశం టీడీపీకి .. నారా లోకేష్‌కు వచ్చింది. అందుకే అధికారులు గుబులు పడుతున్నారు. తప్పు చేసిన ఏ ఒక్కర్నీ వదిలే చాన్సే లేదంటున్న నారా లోకేష్.ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించిన తర్వాత నారా లోకేష్ మీడియాతో మాట్లాడారు. కక్ష సాధింపులు అనేవి తమ ప్రభుత్వంలో ఉండవని స్పష్టం చేశారు. అప్పుడే చాలా మందిలో ఇక రెడ్ బుక్ ను అమలు చేయరా అని ప్రశ్నించారు. కానీ కక్ష సాధింపులు ఉ్నండబోవని చెప్పాను కానీ..తప్పు చేసిన వారిని వదులుతానని చెప్పలేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో ఉన్నాయని వారిపై చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తానని అంటున్నారు. అంటే రెడ్ బుక్ అమలు జరిగి తీరుతుందని చెప్పకనే చెప్పారు. దీంతో అధికారుల్లో గుబులు ప్రారంభమయింది.

**కొంత మంది అధికారుల్ని కలిసేందుకు చంద్రబాబు నిరాసక్తత.**

తాము ప్రతిపక్షంలో ఉండగా కొంత మంది అధికారులు వ్యవహరించిన తీరు.. తప్పుడు కేసులు పెట్టి వేధించిన వైనంపై టీడీపీ అగ్రనాయకత్వంలో చాలా ఆగ్రహం ఉంది. అలాంటి అధికారులను క్షమించే ప్రశ్నే లేదంటున్నారు. టీడీపీ గెలిచిన తర్వాత పలువురు అదికారులు చంద్రబాబును కలిసేందుకు ఉండవల్లిలోని నివాసానికి వస్తున్నారు. అయితే అందరికీ చాన్స్ ఇవ్వడం లేదు. చీఫ్ సెక్రటరిగా ఉన్న జవహర్ రెడ్డికి కేవలం బోకే ఇచ్చే అవకాశం మాత్రమే కల్పించారు. ఆయన తీరుపై చంద్రబాబు ఆగ్రహం ఉన్నారు. పైగా జవహర్ రెడ్డిపై అనేక ఆరోపణలు ఉన్నాయి.దీంతో ఆయనను సెలవుపై పంపేశారు. అలాగే సీఐడీ చీఫ్ గా ఉన్న ఐపీఎస్ అధికారి సంజయ్ కూడా చంద్రబాబును కలిసేందుకు ప్రయత్నించారు. లీవు పెట్టి అమెరికా వెళ్లాలనుకున్న ఆయన ప్రయత్నాలను నిలువరించారు.దీంతో ఆయన చంద్రబాబును కలిసేందుకు వెళ్లారు. కానీ ఆయనను చంద్రబాబు ఇంట్లోకి కూడా వెళ్లనీయలేదు. అలాగే ఇంటలిజెన్స్ చీఫ్ పీఎస్సాఆర్ సీతారామాంజనేలు, సీనియర్ ఐపీఎస్.. చంద్రబాబును కర్నూలులో అరెస్టు చేసిన కొల్లి రఘురామిరెడ్డి కూడా కలిసేందుకు ప్రయత్నించారు. వారెవరికీ అనుమతి లభించలేదు. ప్రమాణ స్వీకార ఏర్పాట్లు చేస్తామని కలిసేందుకు ప్రయత్నించిన గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డిని కూడా దూరం పెట్టారు . ఆయనను కలిసేందుకు కూడా చంద్రబాబు ఆసక్తి చూపించలేదు. వీరంతా రెడ్ బుక్ లో ఉన్నారని భావిస్తున్నారు.

**తప్పుడు కేసులు పెట్టిన వారందరికీ గడ్డు కాలమేనా.... ?**

వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు టీడెపీ నేతలు అత్యంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్నారు. సాక్షాత్తూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కూడా యాభై రోజులకుపైగా జైల్లో ఉండాల్సి వచ్చింది. ఆయన బెయిల్ ఇచ్చే సమయంలో




హైకోర్టు కేసుల్లో కనీస సాక్ష్యాలు లేవని స్పష్టం చేసింది. స్కిల్ కేసు సహా అన్నీ తప్పుడు కేసులేనని .. తప్పుడు కేసులు పెడుతున్న సీఐడీ అధికారుల్ని వదిలేది లేదని స్పష్టం చేసింది. సీఐడీ చీఫ్ గా ఇద్దరు సీనియర్ ఐపీఎస్‌లు పని చేశారు. ఒకరు పీవీ సునీల్ కుమార్ కాగా.. మరొరకరు సంజయ్. వీరిద్దరిపై టీడీపీ విరుచుకుపడుతూ వస్తోంది. రిషాంత్ రెడ్డి, జాషువా వంటి ఎస్పీలు సహా అనేక మందిపై ఆరోపణలు చేస్తోంది. టీడీపీ నేతల్ని విపరీతంగా వేధించిన వారిని వదిలే ప్రసక్తే లేదని చెబుతున్నారు.

**డిప్యూటేషన్ అధికారులు కీలకం.... !**

రెడ్ బుక్‌లో ఉన్న వారిలో ఉన్న డిప్యూటేషన్ అధికారులు కీలకం. జగన్ సీఎం అయిన తర్వాత డిప్యూటేషన్ మీద ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఇక్కడ కీలక పదవుల్లో ఉండి అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వారందరూ రిలీవ్ అవ్వాలన్నా అంగీకరించడం లేదు. డెప్యూటేషనుపై వచ్చిన అధికారులను రిలీవ్ చేయకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తమను రిలీవ్ చేయాలంటూ దరఖాస్తులు చేసుకుంటున్న డెప్యుటేషన్ పై వచ్చిన పలువురు అధికారులకు ఇదే చెబుతున్నారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రామకృష్ణ మార్గదర్శిపై తప్పుడు కేసుల్లో ప్రధాన వ్యక్తి. ఆయన తాను పోతానంటూ లెటర్ పెట్టుకున్నారు. గనుల శాఖ ఎండీ వీజీ వెంకటరెడ్డి కూడా అదే చేశారు. ఇక సాక్షితో పాటు వైసీపీ ప్రచారానికి ప్రజాధనం దోచి పెట్టడంలో కీలక పాత్ర పోషించిన సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి, మద్యం స్కామ్ ను తన చేతులపై నడిపించిన ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి అంతా తాము తమ శాఖలకు వెళ్లిపోతామని లెటర్లు పెట్టుకున్నారు. ఏపీఎఫ్ఎస్ఎల్ ఎండీ మధుసూధన్ రెడ్డి, పరిశ్రమల శాఖ కమిషనర్ చిలకల రాజేశ్వర్ రెడ్డి కూడా అదే చెబుతున్నారు. తెలంగాణాకు వెళ్లేందుకు ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్న ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ కూడా ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదు. తెలంగాణాకు వెళ్లేందుకు మరికొందరు కీలక శాఖల అధికారులూ దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే ప్రభుత్వం ఎవర్నీ కదలనీయకుండా చేస్తోంది. సెలవుపై వెళ్తానంటూ దరఖాస్తు చేసుకున్న టీటీడీ ఈఓ ధర్మారెడ్డి సెలవుకూడా తిరస్కరించారు. సెటిల్ చేయాల్సిన లెక్కలు చాలా ఉన్నాయని టీడీపీ నేతలంటున్నారు.నోట్...ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం అనంతరం... కీలకమైన విచారణలు, దర్యాప్తులు ఉండే అవకాశం ఉంది. ఎంతో మంది అధికారులు జైలుకెళ్లే అవకాశం ఉందని టీడీపీ నేతలు అంటున్నారు.

# పడకేసిన పారిశుధ్యం.

**పట్టించుకోని పంచాయతీ అధికారులు.**





**కలువాయి, (మేజర్ న్యూస్ )జూన్ 9 :** మండలకేంద్రంలోని సచివాలయ సముదయానికి దగ్గరలోని పంచాయతీ కుళాయి నుండి లికై రోడ్డు పై నీరు ప్రవహిస్తు చెత్త పేరుకుపోయిన పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. మూడు సచివాలయాలకు కూతవేటుదురంలో ఉన్న పంచాయతీ అధికారులకు కానీ ఇటు సచివాలయం సిబ్బంది ప్రజల ఆరోగ్యాలతో చలగాటమాడుతూ నిమ్మకు నిరీత్తినట్లు వ్యవహరించడం ఏమటని గ్రామస్తులు ఆశ్చర్యపోతున్నారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# వరాహాల సంచారంతో పరిసరాలు దుర్భరం

## పట్టించుకోని పంచాయతీలు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలోని పలు పంచాయితీల్లో వరాహాల సంచారం, ఆవాసాలను పరిసరాలను దుర్గంధ పూరితం చేస్తున్న వైనం గ్రామస్తులకు తీవ్ర అసహనాన్ని కలిగిస్తున్నాయి. మండలంలోని సోమశిల, అనంతసాగరం, పాత దేవరపల్లి, కొత్తపల్లి, తదితర గ్రామాల్లో పందుల స్వైర విహారం రోత పుట్టిస్తుంది. పందుల పెంపకం దారులకు పంచాయతీ పాలకవర్గం పలుమార్లు హెచ్చరికలు జారీ చేసి ఉన్నారు.అయినా వారి పెంపకం నిర్వహణ మరింతగా విస్తరిస్తుంది. జన ఆవాసాలకు గృహాలకు సమీపంగా ఉన్న మురుగు నీటి గుంటలను అవి నివాసాలుగా చేసుకుని పరిసరాలను పర్యావరణాన్ని దుర్గంధపూరితం చేస్తున్నాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలి ఉండటం, అనంతసాగరంలోని గుంత బజార్లో వాంతులు విరోచనాలు కావడం వైద్యశాల డాక్టర్లే క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేయడం తదితర పరిస్థితులతో సర్వత్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో అవి సృష్టిస్తున్న బీభత్సాన్ని నివారించకుంటే ప్రాణాంతక మెదడు వ్యాపు తదితర రోగాలు ప్రభలే అవకాశాలు లేకపోలేదు. ఇకనైనా పంచాయితీలు ఆ దిశగా దృష్టి సారించాలని సర్వత్ర కోరుతున్నారు.

# టీడీపీ నేతలకు సిటీ ఎమ్మెల్యే నారాయణ కృతజ్ఞతలు

**- ఆయా డివిజన్లలోని నేతల ఇళ్లకు వెళ్లి పూలబొకేలు అందజేసి అభినందనలు**

**- తన విజయానికి ఆయా డివిజన్లలో అత్యధిక మెజార్టీ రావడంతో ఆనందం**

**- కార్యకర్తలను ఆదుకునేందుకు సంక్షేమనిధి**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్ )**2024 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేసిన ఆయా డివిజన్ల నేతలకు నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల్లో నగర నియోజకవర్గ పరిధిలో నిర్ధారించిన టార్గెట్ మేరకు ఫలితాలను సాధించిన డివిజన్ల నేతల ఇళ్లకు... ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ స్వయంగా వెళ్లి పలకరించారు. వారికి పూలబొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. తానెప్పుడుగా అండగా ఉంటానని నారాయణ హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఆయా డివిజన్ల నుంచి అత్యధిక మెజార్టీ ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ తన విజయానికి అహర్నిశలు పని చేసి అత్యధిక మెజార్టీ వచ్చేలా క్షేత్రస్థాయి నుంచి పని చేసిన నాయకులను అన్నీ విధాలా ఆదుకునేందుకు తామెప్పుడు ముందుంటామని తెలియజేశారు. అందుకు సంక్షేమనిధి ద్వారా చేయూతనందిస్తున్నట్లు చెప్పారు. నాయకులకు ఏ అవసరం వచ్చినా స్వయంగా తనను సంప్రదించవచ్చని నారాయణ భరోసా ఇచ్చారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో ఆవిర్భవించిన తెలుగుదేశంపార్టీలో అగ్రనాయకులతో పాటు సామాన్యకార్యకర్తలకు, ప్రజలకు సమప్రాధాన్యత ఉంటుందన్నారు. తన గెలుపులో నేతలు, కార్యకర్తల శ్రమ ఎంతో ఉందని వారిని ప్రశంసించారు.


# అటకెక్కిన సం'క్షేమం'

**- వసతి గృహాల్లో సమస్యల స్వాగతం**
**-శిథిలావస్థలో భవనాలు**
**-నిరుపయోగంగా మరుగుదొడ్లు**
**-మూలన చేరిన నీటి శుద్ధి యంత్రాలు**
**- అవస్థలు పడనున్న విద్యార్థులు**
**- పట్టించుకోని అధికారులు**









**మర్రిపాడు (మేజర్ న్యూస్)**నిరుపేద, పేద విద్యార్థులకు ఏర్పాటుచేసిన సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి అటకెక్కిందని చెప్పవచ్చు. పలు వసతి గృహాలు శిథిలావస్థకు చేరినప్పటికీ వాటిలో విద్యార్థులకు చేకూరే మౌలిక సదుపాయాలు కూడా కొవడంతో ఈ దుస్థితి నెలకొనడమే అందుకు నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వం నా ఎస్సీ నా ఎస్టీ నా బిసి వారి అభివృద్ధి నా ధ్యేయం అంటున్న తరుణంలో కనీసం వారికి కేటాయించిన వసతిగృహాల్లో సమస్యలు కూడా నెరవేర్చకపోవడం కూడా విడ్డూరంగా ఉంది. అందుకు నిదర్శనం జిల్లాలోని మర్రిపాడు మండలంలో ఉన్నటువంటి వసతి గృహాలే.

సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన చిన్నారుల చదువుల కోసం మండల కేంద్రాలు పట్టణాలు నగరాలకు వస్తే వసతి పరంగా అవస్థలు ఎదుర్కోకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలను ప్రారంభించింది. తల్లిదండ్రులపై ఎటువంటి భారం మోపకూడదని ఉదయం అల్పాహారం రాత్రి భోజనంతో పాటు నెలవారి కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వాలు చెల్లిస్తూ వస్తున్నాయి. సదుద్దేశంతో నెలకొల్పిన సంక్షేమ వసతి గృహాల గురించి విద్యార్థులు ఉండే భవనాలు శిథిలావస్థకు చేరిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలలతో పాటు వసతిగృహాల్లోనూ నాడు –నేడు ద్వారా మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలని రాష్ట్ర ప్రభుత్వం తొలత స్పష్టం చేసింది. 2023 డిసెంబర్ నాటికి వసతి గృహాల రూపురేఖలు మారుస్తారని పేర్కొంది. ఇందుకు అనుగుణంగా ఉత్తర్వులు కూడా ఇచ్చిన ఆచరణలో మాత్రం అమలు కాలేదు. కేవలం ప్రచార ఆర్భాటం కోసమే ఇటువంటి ప్రకటనలు ఇచ్చారు తప్ప మరో ఉద్దేశం లేదని పలువురు ఎద్దేవా చేస్తున్నారు. జిల్లాలో ఎస్సీ 73, ఎస్టి 15, బీసీ 98 వసతి గృహాలు ఉన్నాయి. ఈ వసతి గృహాలు చాలావరకు శిథిలావస్థకు చేరుకుని దర్శనమిస్తున్నాయి. అయినా సంబంధిత అధికారులు గానీ ప్రభుత్వం గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. కనీసం సెలవు దినాల్లోనైనా మరమ్మతులు చేస్తారనుకుంటే అది కూడా కరువైంది. దీంతో అతి కొద్ది రోజుల్లో వసతిగృహాల్లోకి రానున్న విద్యార్థులకు తిప్పలు తప్పవు అనే చెప్పవచ్చు. ఉదాహరణకు మర్రిపాడు మండలాన్ని తీసుకుంటే మండల పరిధిలో మూడు ఎస్సీ ఒక బీసీ వసతి గృహాలు ఉన్నాయి. మర్రిపాడు బాలుర, కంపసముద్రం బాలుర ఎస్సీ వసతి గృహాలు శిథిలావస్థకు చేరాయి. ఆ వసతి గృహాలను సందర్శిస్తే ప్రతి ఒక్కరూ ఆశ్చర్య పోవాల్సిందే. స్లాబులు పెచ్చులూడి దర్శనమిస్తుంటాయి. వర్షాకాలంలో ఉరుస్తుంటాయి. సరిగా కిటికీలు తలుపులు లేవు. ఇకపోతే మరుగుదొడ్లు నిరుపయోగంగా మారి దిష్టిబొమ్మల్లా ఉన్నాయి. దీంతో విద్యార్థులు కాలపుత్యాలు తీర్చుకునేందుకు ఆరు బయటకు వెళ్తున్నారు. దీంతో పాటుగా నీటి శుద్ధి యంత్రాలు మూలనపడ్డాయి. ఫలితంగా క్యాన్ వాటర్ ను ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ కాను వాటర్ ను కూడా ఆ వార్డెన్లు విద్యార్థుల చేతనే మోపిస్తున్నారు. ఓ పక్క స్లాబ్ హెచ్లూడి పడుతుంటే ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు గడపాల్సిన పరిస్థితి నెలపొంది. కనీసం వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కూడా కరువవడంతో విద్యార్థులు సంఖ్య కూడా గణనీయంగా ప్రతి ఏడాదికి తగ్గుముఖం పడుతుంది. మర్రిపాడు ఎస్సీ బాలుర వసతి గృహంలో గత మూడు సంవత్సరాల క్రితం వందకు పైగా విద్యార్థుల సంఖ్య ఉండేది. ప్రస్తుతం 50 కూడా లేకుండా తగ్గుముఖం పట్టింది. కారణం సమస్యల వలయం. కాస్మోటిక్ చార్జీలు కూడా అన్నకు పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ మర్రిపాడు బాలుర వసతి గృహానికి వైయస్సార్ కడప జిల్లాలోని పి పి కుంట గోపవరం పలు గ్రామాలనుంచి కూడా విద్యార్థులు హాజరయ్యేవారు. ప్రస్తుతం మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు కూడా చేరడం కష్టతరమైంది. గతంలో వసతి గృహాల్లో ట్యూటర్లు ఉండేవాళ్లు. నేడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. అందువలన ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న భవనాలను సందర్శించి వాటికి మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు మరమ్మతులు కూడా చేయించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.